# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 11 జనవరి , 2026 | పేజీలు :08


## కదం తొక్కిన కమ్యూనిస్టులు




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐశతాబ్ది ఉత్సవాల ముగింపు సభ,హాజరైన జిల్లా వ్యాప్తంగా సిపిఐ శ్రేణులు.

# సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు



**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ,చాడ వెంకట్ రెడ్డి**

**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో జరుగు సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని, జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరానున్నారని బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, చాడ వెంకట్ రెడ్డి కోరారు. శనివారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల, మండల కార్యదర్శిల సంయుక్త సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి అయిదు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వందేళ్ల సిపిఐ సమర చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకా సున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని, వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా నుండి భారీ ఎత్తున ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్తున్నామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐ శత జయంతి ఉత్సవాల ప్రచారాలు నిర్వహిస్తున్నామని, సిపిఐ వందేళ్ల ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో పాలక ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామని జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్ కుమార్, బోయినీ అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, బత్తుల బాబు, న్యాలపట్ల రాజు, గూడెం లక్ష్మి, మండల కార్యదర్శులు బండ రాజిరెడ్డి, లంకదాసరి కళ్యాణ్, గోవిందుల రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ‘సర్కార్’ లక్ష్యం!



**ప్రజాపక్షం/అంతర్గాం :** ప్రతి ఆడబిడ్డ కళ్లలో సంతోషం చూడటం, రాష్ట్రంలో అన్నింటా అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని, ప్రజా సేవకుడిగా, అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటానని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. శనివారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయల్‌వాడ సమ్మక్క, సారాలమ్మ జాతర వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా కల్యాణలక్ష్మి , షాది ముబారక్ పథకాల 31 మంది లబ్ధిదారులకు రూ.31 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అంతర్గాం, పాలకుర్తి మండల కేంద్రాల్లో రూ.2 కోట్లతో మహిళా భవన్ ఫంక్షన్ హాళ్లను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు తూము రవీందర్ పటేల్, జాతర కమిటి ఛైర్మన్ గీట్ల శంకర్‌రెడ్డి, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గాలిపెల్లి తిరుపతి, వైస్ ఛైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, డైరక్టర్ పొనగంటి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంద్రు హన్మాన్‌రెడ్డి, సర్పంచి అంబోతు రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు జూల లింగయ్య, ఒల్లెపు స్వామి, గాదె సుధాకర్, కుర్ర శ్రీనివాస్, కుర్ర కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఇవ్వకుంటే పోరాటం తప్పదు

### ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**ప్రజాపక్షం/నందిపేట్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పనుల కోసం నిదులు ఇవ్వాలని, ఇవ్వకుంటే పోరాటం తప్పదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రా కేష్ రెడ్డి అన్నారు. శనివారం డొంకేశ్వర్ మ ండలం నికాల్‌పూర్ గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ భవనశ ంకు స్థాపన కార్యక్రమంలో ఆ ర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో సన్మానించి గ్రామ సమస్యలు వివరించారు. డబుల్ రోడ్డు కూడా అతి త్వరలో మంజూరు చేయిస్తామని, రూ. 2 కోట్ల 53 లక్షల విలువగల సబ్‌స్టేషన్ మంజూరు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. నేడు రైతు సోదరుల మధ్య శంకుస్థాపన జరుపుకున్నామని, గ్రామాభివృద్ధి కమిటి పలుమార్లు త నను కలిసి విన్నవించారని మంజూరు చేసిన మంత్రి భట్టి విక్రమార్కకు అధికారులకు గ్రా మ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అ లాగే ప్రభుత్వం ద్వారా నిధులు పొందడం హ క్కు అని నిధులు ఇవ్వనిపక్షంలో పోరాటం త ప్పదని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు నగేష్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, గ్రామ సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షుడు చి న్నారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు కంచెట్టి గంగాధర్, విద్యుత్ అధికారులు, రై తులు, బిజెపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నా రు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చే కుట్రలను అడ్డుకోవాలి

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని..




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ పట్టణం లోని టిఎన్‌జిఒ కార్యాలయంలో శనివారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ యూనియన్ (ఏఐటియుసీ) నిర్మల్ జిల్లా 4వ మహాసభలు ఘనంగా నిర్వహించారు.కామ్రేడ్ మోనవ్వ ఆధ్యక్షతన జరిగిన ఈ సభకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ పావని,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రేమ పావని మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమీకృత భోజన శాలల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు దారి చూపుతూ,మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నాయని విమర్శించారు .కార్మికులకు కనీస పెన్షన్ రూ.5000 ఇవ్వాలని,ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వంట గదులను నిర్మించడంతో పాటు కోడిగుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వేతనాన్ని వెంటనే రూ.10,000 కు పెంచాలని డిమాండ్ చేశారు.ఎఐటియుసిరాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ వంట కార్మికుల పనికి భద్రత కల్పించాలని,వంట సామాగ్రిని ప్రభుత్వమే ఇవ్వాలని,ఈ పథకంలో రాజకీయ జోక్యం తగదని పేర్కొన్నారు.ఎఐటి యుసిజిల్లా కార్యదర్శి శ్రీనివాస చారి మా ట్లాడుతూ..కార్మికులు ఐక్యమత్యంతో ఉం డి పోరాడాలని,ప్రతి నెలా జీతాలు,బిల్లులు స క్రమంగా చెల్లించాలని కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి బూక్య రమేష్ మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసినిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక..**

ఈ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు.ఎలగందల్ లో(వడ్యాల్),ప్రధాన కార్యదర్శి చిట్యాల లక్ష్మి (నిర్మల్) గౌరవ అధ్యక్షుడు బూక్య రమేష్ ఉపాధ్యక్షుడు రజిత,ఫర్హానా,మనీషా,పుష్ప లక్ష్మి ,సహాయ కార్యదర్శులు సుంక ల క్ష్మి , పోసాని,ప్రమీల,రూపా కోశాధికారి లలిత ,కమిటీ సభ్యులు లోహేశ్వర లక్ష్మి ,నర్సవ్వ, కవిత ,అనురాధ,భూమికి,సభ ప్రారంభంలో ఇటీవల మరణించిన కార్మికులకు నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం వందనసమర్పణలో మహాసభలు ముగిశాయి.

# బూడిద సదాశివకు పంజాల పరామర్శ



ప్రజాపక్షం/చిగురుమామిడి:సిపిఐ చిగురుమామిడి మండల సహాయ కార్యదర్శి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బూడిద సదాశివ పెద్దనాన్న బూడిద రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో సదాశివను సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పరామర్శించారు. చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సిపిఐ నాయకుడు సదాశివకు రాజయ్య స్వయాన పెద్దనాన్న, రాజయ్యకు ఎవరూ లేకపోవడంతో తమ్ముని కొడుకైన సదాశివ, రాజయ్య అంత్యక్రియలు,ఉత్తర కార్యక్రమాలు నిర్వహించారు. రాజయ్య మరణం పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తన సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, గ్రామశాఖ కార్యదర్శి ఇల్లందుల రాజయ్య, నాయకులు ముస్కు మహేందర్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులున్నారు.

# ధర్మపురి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బాలగౌడ్

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ ను మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బాలగౌడ్ ను శాలువాలతో సన్మానించి అభినందించారు.ధర్మపురి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తన ఎన్నికకు మద్దతు తెలిపిన సర్పంచులకు బాలగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు సింహరాజు ప్రసాద్,గుడ్ల రవీందర్, ఇంద్రాల మల్లేశం,తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో ట్రాక్టర్ చోరీ

ప్రజాపక్షం/మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రంలోని శుక్రవారం అర్ధరాత్రి వేళ గ్రామంలోని ఏలాల శంకర్ రెడ్డి అనే రైతుకు చెందిన మహేంద్ర యువో ట్రాక్టర్ చోరీకి గురైంది. రోజువారీ లాగే తన ఇంటి ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో ట్రాక్టర్ ఇంజన్ ట్రాలీ తో సహా పార్కు చేసి ఉండగా అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు అపహరించారని ఉదయం 8:00 ప్రాంతంలో చూసేసరికి ట్రాక్టర్ కనబడకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అనంతరం విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు సిసి పుటేజీలు ద్వారా ట్రాక్టర్ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

# జాతీయస్థాయి వీర్‌గాథ అవార్డుకు ఎంపికైన విద్యార్థిని



ప్రజాపక్షం/కొత్తపల్లి:రక్షణమంత్రిత్వశాఖ, విద్యామంత్రిత్వశాఖ సంయుక్తంగా నిర్వహించే వీర్‌గాథ ప్రాజెక్ట్ 5.0, 2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది విద్యార్థులు ప్రాథమిక, ఉన్నత విభాగాలలో పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రీయ స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అన్ని రాష్ట్రాల నుంచి 100 మంది విద్యార్థులను 'సూపర్ 100' గా ఎంపిక చేయగా పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కృతి యెన్నం జాతీయస్థాయిలో వీర్‌గాథ 5.0 సూపర్ 100 విజేతలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ గోపీకృష్ణ తెలిపారు. వీర్‌గాథ 5.0 ప్రాజెక్ట్ భారతదేశ యోధులు, శౌర్య అవార్డ్ విజేతల విజయాల గురించి కవిత, పేరా, వ్యాసం, పెయింటింగ్ వంటి కళ సమగ్ర కార్యకలాపాలపై నిర్వహించింది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ సూపర్ 100 విజేతలను సత్కరిస్తారు. విద్యార్థినికి రూ.10వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనూకర్‌రావు, వినోద్‌రావు, వియయం ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపికృష్ణ, కో ఆర్డినేటర్లు నాగరాజు, రాము, గైడ్ టీచర్ వినయ్, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

# నమ్మకం, నాణ్యతకు మారుపేరు మలబార్ గోల్డ్: ఎమ్మెల్యే

## మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం పునఃప్రారంభం

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:కరీంనగర్ పట్టణంలోని గీతా భవన్ సర్కిల్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలబార్ గోల్డ్ కరీంనగర్‌లో ప్రారంభమైన కొన్నేళ్లుగా వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆభరణాలను అందిస్తూ ఎలాంటి ఫిర్యాదులు లేకుండా నమ్మకంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన షోరూం కరీంనగర్‌లో ఉండి వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ కరీంనగర్‌కు నిరంతరం ముఖ్యమైన మార్కెట్‌గా ఉందని, వినియోగదారుల విశ్వాసం పొందామని, విశాలమైన సౌకర్యవంతమైన కస్టమర్ స్నేహపూర్వక ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా పునఃరూపకల్పన చేయబడిందన్నారు. ఖచ్చితమైన హాల్‌మార్క్‌తో ఆభరణాలు అందిస్తున్నామని, కొనుగోలు చేసిన ఆభరణాలపై ఒక యేడాదివ వరకు ఉచిత బీమా అందిస్తున్నామని తెలిపారు. బంగారు ఆభరణాలపై 30 శాతం వరకు తగ్గింపు, వజ్రాలపై 30 శాతం వరకు తగ్గింపును ఈ నెల 18వరకు పొందవచ్చని తెలిపారు. రిటైల్ ఆపరేషన్స్ హెడ్ సిరాజ్ పి.కె. తెలంగాణ జోనల్ హెడ్ షానిబ్ కె. అసిస్టెంట్ షోరూం హెడ్ ఫవాజ్ కబీర్, కరీంనగర్ మలబార్ సిబ్బంది, అతిథులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లికి కాంగ్రెస్ శ్రేణుల ఘనస్వాగతం



ప్రజాపక్షం/బెజ్జంకి:మానకొండూర్ నియోజకవర్గ ఎంఎల్ఎ డా.కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియామకమై మొదటి సారి హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న సందర్భంగా శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంఎల్ఎను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి గజమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దళితుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని నాటి ఇంధిరా హయం నుండే కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమానికి పాటు పడుతూ వస్తుందని అన్నారు.దళితులకు,భూమి లేని నిరుపేదలకు భూములను పంచిన చరిత్ర కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.అదే విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మెన్‌గా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు గూడెల్లి శ్రీకాంత్,పులి రమేష్ గౌడ్,గండికోట సురేష్,నాయకులు బైర సంతోష్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,పులి సంతోష్ గౌడ్,అక్కవేణి పోచయ్య,జెల్ల ప్రభాకర్,గాజె శ్రీనివాస్,చెప్యాల శ్రీనివాస్,పోతిరెడ్డి మధుసుదన్ రెడ్డి,ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం



ప్రజాపక్షం/కరీంనగర్:టిపిసిసి ఎస్సీ విభాగం చైర్మన్‌గా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లాకు వచ్చిన మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు బెజ్జంకి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భారీ ర్యాలీతో నగరానికి చేరుకున్న కవ్వంపల్లి సత్యనారాయణకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ తదితర నేతలతో కలిసి శాలువాతో సత్కరించి గజమాలతో ఘన స్వాగతం తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలీగా కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతి కోసం కట్టుబడి పని చేస్తూ ఇండ్ల పట్టాలు ఇచ్చి, భూమిలేని పేద దళితులకు ప్రభుత్వ భూములు ఇచ్చి, దళితుని అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అనేక విధాలుగా దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్,నాయకులు ఎండి తాజ్, కొర్వి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పురం రాజేశం, ఎస్ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, కర్ర రాజశేఖర్ తో పాటు బ్లాక్ / మండల / పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎమ్మెల్యేను కలిసిన పాలకవర్గం

ప్రజాపక్షం/కొత్తపల్లి:మండలంలోని బద్దిపెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శనివారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్ప గుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బద్దిపెల్లి గ్రామ వెంకటేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బద్దిపెల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు ఆలయకమిటీ చైర్మన్, పోరెడ్డి నరేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 12న రెడ్డి సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:నగరంలోని సప్తగిరికాలనీలో శివాలయం పక్కన గల నూతనంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా శరెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు నివాసం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి గంగుల సహకారంతో సుమారు రెండు గుంటల స్థలాన్ని కేటాయించి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయగా భవన నిర్మాణం పూర్తయ్యిందని, 12న ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశేష కృషిచేసిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు, తదితరులున్నారు.

# ఆల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్షిప్ ఘనంగా ప్రారంభం

ప్రజాపక్షం/కరీంనగర్:క్రీడల వలన విద్యార్థులకు తరగతి గదిలో ఎదుర్కొనేటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని ప్రధానంగా వారికి ఉల్లాసం కల్పించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రెండు రోజుల అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రికెట్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలా క్రేజ్ ఉన్నదని ప్రధానంగా యువకులు ఈ క్రీడలు ఎంపిక చేసుకుని వారి యొక్క క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటారని చెప్పారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ బయటికి వస్తుందని, ఉపాధి అవకాశాలు సైతం చాలా మెరుగుపడతాయని అన్నారు. క్రీడలు విద్యార్థుల జీవితంలో తప్పనిసరి అని కెరీర్ ను సైతం ప్రభావితం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. మనదేశంలోని ప్రముఖ క్రికెటర్లైన సచిన్, కోహ్లీ, ద్రవిడ్, ధోని, రోహిత్, మహిళా క్రికెట్ సభ్యులైన స్మృతి మందన , హర్మన్ ప్రీత్ కౌర్ తదితరులను ఆదర్శంగా తీసుకొని ముందంజలో నిలవడానికి ప్రయత్నించాలని సూచించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని సంపాదించుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఇప్పటివరకు ఎన్నో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడమే కాకుండా క్రీడా స్ఫూర్తి పరిరక్షణకై ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు .ఈ పోటీలకు వర్ధన్నపేట, బైంసా, నిర్మల్, మంచిర్యాల, ఆర్మూర్, మహారాష్ట్రలోని వని నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, వ్యాయామఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులుపాల్గొన్నారు.

# 'పద్మశాలి' క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో శ్రీమార్కండేయ పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను శనివారం సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అంతర్గాం మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు ఎలిగేటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి సామల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు గురువయ్య, మార్త చంద్రయ్య, బండారి భూమయ్య, సాహెబ్, ఎలిగేటి చంద్రమౌళి, వస్త్రం ముఠా సంఘం అధ్యక్షులు చింతకింది వెంకటేష్, బొద్దున సతీష్, బీలగని రాజయ్య, మల్లయ్య, బట్ల శ్రీనివాస్, వల్లాల ప్రణయ్, శివ శంకర్లతోపాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## త్యాగరాజ స్వామి ఉత్సవాలు

**ప్రజాపక్షం / వేములవాడ :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం వేములవాడ భీమేశ్వర స్వామి దేవాలయంలో త్యాగరాజ స్వామివారిఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దూలం రఘు కళా బృందం ఆలపించిన భక్తి గీతాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగర్ మహేష్, వాజిద్, నవీన్‌తో పాటు ఇతర కళాకారులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శనివారం పెద్దపల్లి మండలంలోనీ రంగాపూర్ గ్రామంలో జరిగిన గాయత్రి డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన ఆరవ రోజు జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరంలో పాల్గొన్న కొండ రవి యాదవ్ జాతీయ యువజన అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా వాలంటీర్లు. యువత చెడు వైపు వెళ్లకుండా దోహద పడు తాయి అని అన్నారు స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎంఎ సమద్, అధ్యాపకుడు ఖాదర్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ‘ఉద్యోగ విరమణ వయస్సు పెంచవద్దు’

**ప్రజాపక్షం/రామగుండం:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు పెంపును వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సేవా సామాజిక కార్యకర్త కె.ఆనందరావు పలువురు యువకులతో కలిసి రామగుండం తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం నిరుద్యోగ యువతకు ఆశానిపాతమని,వయస్సు పెంపుపై వారిలో అనాసక్తి పెరుగుతుందన్నారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ నెరవేరదన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనలను విరమించుకోవాలని, కొత్త తరానికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరుతూ నాయబ్ తహసిల్దారు బి.లక్ష్మి కి వినతిపత్రం అందజేసినట్లు ఆనందరావు తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్ముర్‌లోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను జరిపారు. చిన్నారుల హరిదాసు వేషధారణలు, రంగవల్లులు, బొమ్మల కొలువు, భోగిమంటలతో పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
### ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/కరీంనగర్:** ముగ్గులు శుభ ఫలాలకు ప్రతీకని లక్ష్మీదేవిని ఇంటికి ఆహ్వానిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆల్ఫోర్స్ విద్యార్థుల మాతృమూర్తులకు నిర్వహించిన ముగ్గుల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ సాంప్రదాయ కళారూపాలని అన్నారు. ముగ్గులు కేవలం అలంకరణ మాత్రమే కాదని సంస్కృతిలో భాగమన్నారు. విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పట్ల అవగాహన కల్పించడానికి నేడు విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన మహిళలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేతాజీ ఒకేషనల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమ శంకర్ గార్డెన్ లో శనివారం జరిగిన నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో కళాశాల నిర్వహిస్తూ తాను కాకుండా తనతో పాటు నలుగురికి ఉపాధి కలిపిస్తున్న వ్యక్తి సింగం భాస్కర్ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సింగం భాస్కర్‌ని అభినందించారు. జగిత్యాల ఒక ఎడ్యుకేషన్ హబ్ అని ఆయన అన్నారు. ఆరు పర్యాయాల రాజకీయ జీవితంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చాను అని మాజీ మంత్రి అన్నారు. జగిత్యాల పట్టణంలో స్వంత భవనాలలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు సమకూర్చుకున్నామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జెఎన్‌టియు కళాశాల, జగిత్యాల నియోజకవర్గంలో వ్యవసాయ కళాశాల, ఐటిఐ కళాశాల ఎక్కడ లేని విధంగా మనం తీసుకువచ్చాం అని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. నేతాజీ కళాశాల భవిష్యత్తులో డైమండ్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ కూడా చేసుకునే విధంగా ముందుకు వెళ్లాలి అని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సింగం భాస్కర్, హరి అశోక్ కుమార్, సుదర్శన్, బండ శంకర్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించాలని వినతి



**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు అమ్మక్కపేట్ గ్రామానికి చెందిన బద్దం గంగాధర్ రెడ్డి సీనియర్ అడ్వకేట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌ను ఆయన నివాసంలో కలిసారు. అనంతరం అమ్మక్కపేట్ గ్రామ శివారులోని రైల్వే బ్రిడ్జి సమీపంలోని అండర్ పాస్ బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని వినతి చేసినట్లు తెలిపారు. అనంతరం అమ్మక్కపేట్ గ్రామ శివారులో రైల్వే గేట్ ఎల్ సి 42 దగ్గర బైపాస్ రోడ్డు సీసీ లేకపోవడంతో రైల్వే గేటు పడినప్పుడల్లా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఎంపీకి వివరించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపి ధర్మపురి అరవింద్ అండర్పాస్ బ్రిడ్జి కింద రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయిస్తానని, సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభించే విధంగా చూస్తానని ఎంపి ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి శనివారం తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో బిజెపి పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఉప సర్పంచ్ గూడ రాం రెడ్డి, అలిశెట్టి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ ‘కన్నూరి’



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణం రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. క్యాంపు కార్యాలయంలో సతీష్‌కుమార్‌తోపాటు స్థానిక నాయకులకు ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పార్టీ కండువాకప్పి వారిని ఆహ్వానించారు. గతంలో తెదెపా, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా కొనసాగిన సీనియర్ నాయకుడు కన్నూరి సతీష్‌కుమార్ పార్టీలో చేరడం పట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని ఎమ్మెల్యే అన్నారు. రామగుండంలో నూతన విద్యుత్తు ప్లాంటు మంజూరు చేయడంతోపాటు పట్టణంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపడ్తున్న ఎమ్మెల్యేకు సతీష్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే చేపడ్తున్న అభివృద్ధి పనుల్లో తన వంతు భాగస్వామ్యం ఉండేలా చూస్తానని తెలిపారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ముమ్మర చర్యలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా గ్రామ సర్పంచి కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని ప్రతి వార్డును విద్యుత్ సిబ్బందితో కలిసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ, ఎఈ, లైన్‌మెన్లతో కలిసి గ్రామ సర్పంచి రాంచందర్ ప్రతి గల్లీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఎక్కడైతే విద్యుత్ అంతరాయం కలుగుతుందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ రైతులతో సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం ఎకరాకు 4200 రూపాయల సబ్సిడీ తో పాటు ఆర్థిక లాభాలు, ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందని, కోతుల బెడదకూడా ఉండదని రైతులకు వివరించారు. మార్కెట్ సమస్య లేకుండా పంటను ప్రభుత్వమే సంబంధిత కంపెనీల చేత కొనుగోలు చేయించే సదుపాయం ఉందని రైతులకు సూచించారు. రైతులు ఆయిల్ పామ్ పంట సాగుపై ఆసక్తి కనబరచాలని వ్యవసాయ అధికారి అన్నారు. ఆసక్తి గల రైతులు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల పేరు మీద డిడి కట్టాల్సి ఉంటుందని రైతులకు ఎఒ వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ వినోద్, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం /మల్లాపూర్:** మండలంలోని రాఘవపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కానుకగా మహిళలకు అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను బిఆర్ఎస్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో 1267 మంది మహిళలకు గాను రెండు విడతల్లో 792 మంది మహిళలకు మాత్రమే చీరలు అందించాలని, సుమారు 500కు పైగా మహిళలకు చీరలు అందడం లేదని, ప్రతి మహిళకు ప్రభుత్వం అందించే చీరను అందజేయాలని, మహిళలు తమ పేర్లు లేవంటూ నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోతున్నారని, అధికారులు స్పందించి తమ గ్రామానికి రావాల్సిన మిగతా చీరలను మహిళలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అమీన్, నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఆర్థికభారాన్ని తగ్గించే పథకాలకు తూట్లు..




-కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లా:** బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాలుగా పేదలకు ఉపాధి ఆర్థికభారాన్ని తగ్గించే పథకాలకు తూట్లు పొడిచే విధంగా మారుస్తున్నారని రాజన్నసిరిసిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం రక్షణ పోరాటం పేరుతో కరపత్రాలు ఆవిష్కరించారు. గ్రామాలలో పర్యటన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ పథకం పేరును విబిజిరాంజి అనే విధంగా మార్చారంటూ ఈ పథకం ద్వారా మార్పులు చేశారని మండిపడ్డారు.100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులల్లో 60శాతం మాత్రమే కేంద్రం భరించేలా పథకాన్ని రూపొందించడం దుర్మార్గం అన్నారు. విజిబిరాంజి పేరును ఉపసంహరించుకోవాలని, చట్టాన్ని ఇంతకు ముందు ఉన్నట్లు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారయణగౌడ్, చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనాథ్, ఆకునూరి బాలరాజు, సూరదేవ రాజు, బలగంప్రవీణ్, బొప్పదేవయ్య, కూసరవీందర్, పూర్మాణి లింగారెడ్డి, మడుపుశ్రీదేవి, రాగుల జగన్ పాల్గొన్నారు.

## సిసికెమారాతోనే పూర్తి రక్షణ..!

ప్రజాపక్షం/గోదావరిఖని : పండుగలు, సెలవులు, వివాహాలకు వెళ్లే క్రమంలో ఇళ్లకు తాళాలు వేసిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమారాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమన్నారు. చోరీలు, ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు, వాహనాలు, కదలికలు గమనించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100, డయల్ 112లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ద్వారకనగర్, చంద్రశేఖర్‌నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే సతిమణి మనాలి ఠాకూర్ శనివారం పర్యటించారు. మక్కన్‌సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాలను ఆమె ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని కుటుంబానికి అండగా నిలిచేందుకు కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని మహిళందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఎన్‌టిపిసిలో విశ్వ హిందీ దివస్

ప్రజాపక్షం/గోదావరిఖని : విశ్వ హిందీ దివస్‌లో భాగంగా ఎన్‌టిపిసి రామగుండంలో శనివారం హిందీ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కేంద్ర హోంశాఖలోని అధికారిక భాషా విభాగం కన్సల్టెంట్, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసి) శాస్త్రవేత్త కేవల్ క్రిషన్ హిందీ భాషా ఉపయోగం, మీడియా రంగంలో దాని ప్రభావితం గురించి ఎన్‌టిపిసి ఉద్యోగులు, పాత్రికేయులకు వివరించారు. అధికారిక, సాంకేతిక పనుల్లో హిందీ భాషను వివిధంగా ఆచరిస్తే ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి ఈ.డి.(ఆర్అండ్‌టి) చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, ఎన్‌టిపిసి సంస్థలో హిందీ అధికారిక భాష వాడకాన్ని ప్రోత్సహించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అధికారి బిజోయ్ కుమార్ సిక్దార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచి అంబోతు రవికుమార్, ఉప సర్పంచ్ ఉష, వార్డు సభ్యులు బానాల శ్రీకాంత్, మాడ అనిల్‌రెడ్డి, రజిత, అనూష, జయంతిలను అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కిశోర బాలికలకు యూనిఫామ్‌లను అందజేశారు. బాలామృతం గురించి అవగాహన కల్పించారు. ఇంటి వద్ద అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు గర్మిళ్ల కృష్ణవేణి, అంకం రవి, ఎఎన్ఎంలు పుష్ప, సీఏ శ్రీలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# రంగవల్లులు.. సంక్రాంతి సంబరాలు..






ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం యూనివర్సల్ ఐబిటిజిఈటీ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను విద్యార్థులు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినిలు, వారి తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించారు. పోటీల విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేశారు. హరిదాసు, గంగిరెద్దు ఆడించే వ్యక్తి వేషధారణలు, సాంప్రదాయ



దుస్తులను ధరించి చిన్నారులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని అందరిని అలరించారు. భోగి మంటలు, రంగవల్లులు, గంగిరెద్దు మేళంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల కరస్పాండెంటు మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ, అందరూ కలిసి మెలిసి పండుగలను జరుపుకోవడం దేశ ఐక్యతను చాటుతుందని, సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులను, తల్లిదండ్రులను



వారు అభినందించారు.

**గోదావరిఖని :** సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి ఆర్‌జి1 ఏరియా లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి డైరక్టర్(ఆపరేషన్) సతిమణి ఎల్‌వి.మాలతి సూర్యనారాయణ, డైరక్టర్(ఈఅండ్ఎం) తిరుమల్‌రావు, సంస్థ డైరక్టర్ల కె.విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, పద్మ తిరుమలరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1, 2, 3 జీఎంలు డి.లలిత్‌కుమార్, మధుసూదన్, క్వాలిటి జీఎం సుజోయ్ మజుందర్, రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి, ఆర్జీ1 జీఎం సతిమణి అనిత లలిత్‌కుమార్, రామగుండం సీపీ సతిమణి త్రిప్తి, జీఎంల సతిమణిలు బి.వనజ, ఎస్.తిరుమల, సుప్రియ, సుజోయ్ మజుందర్, కె.వాణి, ఎన్.అలివేణి, ఉమ, వెంకటలక్ష్మి, సునీత, లక్ష్మి , క్లబ్ సెక్రటరి శిరీషలు పాల్గొన్నారు.

**అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను జరిపారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్, సర్పంచి మగ్గిడి స్వరూపలను అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పెంద్యాల విమల, సహాయకురాలు కొదురుపాక లక్ష్మి లు శాలువాలతో సత్కరించారు. చిన్నారుల హరిదాసు వేషధారణలు, రంగవల్లులు, బొమ్మల కొలువు, భోగిమంటలతో పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు అన్నపూర్ణ, జ్యోతి, పుష్ప, స్రవంతి, శిరీష, కమిటి సభ్యులు మగ్గిడి రమ్య, స్రవంతి, లాస్య, లావణ్య, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

**కొత్తపల్లి:**స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తపెల్లి పట్టణంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్ వి.సంపతికుమారి ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు



అందజేశారు. పాల్గొన్న వారందరికీ బహుమతులు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. లయన్ బి.సరళ, ఏరువ లలితారెడ్డి, నాగలక్ష్మి, సరళ, అనిత, భారతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, చిట్టికూరి శ్రీనివాస్ యూత్, కొత్తపల్లి మహిళలు పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్:**కరీంనగర్ పట్టణం కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూ ల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో



రంగోలి పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్ర దర్శించారు. పాఠశాల ప్రాంగణం అందమైన రంగోలి నమూనాలతో కళకళలాడిం ది. కిండర్ గార్డెన్ విద్యార్థులకు ప్రత్యేకంగా భోగి పండ్లు పోయడం, భోగిమంటలు వెలిగించడం, పాలు పొంగించడం, పొంగలి తయారీ వంటి సాంప్రదాయ కార్యక్రమాలను ప్రదర్శన రూపంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు విధ్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గు న్నాల అర్చన, వైస్ ప్రిన్సిపల్ సందీప్, అధ్యాపక బృందం, విధ్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్:**కరీంనగర్‌లోని హనుమాన్ నగర్‌లోగల బ్లూబెల్స హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రంగోలి పోటీలు ఏర్పాటు చేశారు. రంగు రంగుల ముగ్గులు పండుగ విశిష్టత, గ్రామీణ సంస్కృతి, ప్రకృతి ప్రేమను ప్రతిబింబించాయి. స్కూల్ కరెస్పాండెంట జంగా సునీత మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో కళానైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన సాంస్కృతిక అవగాహనను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు. పండుగలను సాంప్రదాయ పద్ధతిలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

## గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా: సర్పంచ్

ప్రజాపక్షం/ముత్తారం : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ బియ్యని శివకుమార్ అన్నారు. శనివారం ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో సర్పంచ్ శివకుమార్ ప్రజాపక్షం దినపత్రిక విలేకరితో మాట్లాడుతూగ్రామ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుని తప్పకుండా గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులు,చొరవతో అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, తో పాటు సీనియర్ నాయకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.గ్రామ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పాఠశాలలు, గ్రామంలో ఉపాధి అవకాశాల కల్పన వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమకు సహకారం అందించాలని కోరారు.తన గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మరో మారు సర్పంచ్ బియ్యని శివకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి సేవా భవన్ ప్రారంభం



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని సిఎస్‌పి కాలనీలో ఏర్పాటు చేసిన సింగరేణి సేవా భవన్, సేల్స్ కౌంటర్ షాపులను సింగరేణి సేవా అధ్యక్షురాలు, డైరక్టర్(ఆపరేషన్స్) సతిమణి ఎల్.మాలతీ సూర్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఆర్‌జి1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారుల సతిమణీలు కె.విజయ వెంకటేశ్వర్లు, ఎం.పద్మ తిరుమలరావు, వాణి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలతీ సూర్యనారాయణ మాట్లాడుతూ, సేవా సమితి ద్వారా మహిళలకు పలు రకాల వృత్తి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సేవా సభ్యులు తయారు చేసిన పలురకాల ఉత్పత్తులను సేల్స్ కౌంటర్ల ద్వారా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. అందరికి అనుకూలంగా కూరగాయల వార సంత వద్ద సేవా భవన్, సేల్స్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి, లేడిస్ క్లబ్ సభ్యులు, సింగరేణి అధికారులు కె.చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, పెరుమాళ్ల శ్రీనివాస్, హన్మంతరావు, శ్రావణ్‌కుమార్, నీరజ కిరణ్ రాజ్‌కుమార్, బీనాసింగ్, శిరీష, రజిత, హెచ్.రమేష్, మేడి తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ప్రారంభమైన డ్రాయింగ్,టైలరింగ్ పరీక్షలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ పట్టణంలో మూడు కేంద్రాలలో నిర్వహిస్తున్న డ్రాయింగ్,టైలరింగ్ సాంకేతిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 76 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)దర్శనం భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు.నాలుగు విభాగాలలో మొత్తం 525 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా,ఉదయం సెషన్‌లో 399 మంది,మధ్యాహ్నం సెషన్‌లో 396 మంది అభ్యర్థులు హాజరయ్యారు.విభాగాల వారీగా హాజరు వివరాలను పరిశీలిస్తే..ఉదయం జరిగిన డ్రాయింగ్ హయ్యర్ పరీక్షకు 130 మందికి గాను 116 మంది లోయర్ డ్రాయింగ్ లో 286 మందికి గాను 216 మంది హాజరయ్యారు.అలాగే టైలరింగ్ హయ్యర్ విభాగంలో 39 మందికి గాను 36 మంది,టైలరింగ్ లోయర్ విభాగంలో 70 మందికి గాను 31 మంది అభ్యర్థులు తమ పరీక్షలను రాశారు.సాయంత్రం జరిగిన పరీక్షకు 75.5 శాతం మంది హాజరైనట్లు డీఈఓ వెల్లడించారు.పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామని,విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి కేంద్రంలో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

## అక్షరం అవినీతిని ప్రశ్నించాలి

### శ్రీరాంపూర్ సిఐ శ్రీలత

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : వార్తాపత్రికలోని ప్రతి అక్షరం సమాజంలోని అవినీతిని ప్రశ్నించే విధంగా ఉండాలని శ్రీరాంపూర్ సిఐ శ్రీలత అన్నారు. శనివారం నస్పూర్ మండలంలో 'ప్రజాపక్షం' జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా కథనాల ద్వారా సమాజంలో అనేక మార్పులను తీసుకురావచ్చునని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో పత్రికలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మరిన్ని ప్రజోపయోగకరమైన వార్తలు, కథనాలు అందిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్, రిపోర్టర్లు నారమల్ల పురుషోత్తం, కుమ్మరి సతీష్ పాల్గొన్నారు.

## 12న వాహనాల వేలం

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : వివిధ కేసుల్లో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు ఈ నెల 12న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కాగజ్ నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ రవి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ వేలం పాట ఉంటుందని పేర్కొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ సమక్షంలో వేలం జరుగుతుందని వివరించారు. ఆసక్తిగల వారు కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని వేలంలో పాల్గొనాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు గుడిరేవు విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం/దండేపల్లి : జిల్లా స్థాయి ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు గుడిరేవు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలు నిర్వహించగ గుడిరేవు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని సంతపురి అహల్య సీనియర్స్ ఉపన్యాస విభాగంలో, 8వ తరగతి విద్యార్థి సంతపురి అలెగ్జాండర్ జూనియర్స్ ఒలింపియాడ్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన వీరిద్దరూ అక్కాతమ్ముళ్లు కావడం విశేషం. విజేతలను హెచ్ఎం మల్లూరి శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు బండారి శ్రీనివాస్, రాజశేఖర్, అనిత, సల్మా, లచ్చన్న, నరేందర్, ఖుందు, గ్రామస్తులు అభినందించారు.

## 108 వాహనంలో ప్రసవం

ప్రజాపక్షం/వాంకిడి : పురిటి నొప్పులతో ఆసుపత్రికి వెళ్తుండగా ఓ మహిళ 108 వాహనంలోనే ప్రసవించింది. వాంకిడి మండలం కోపగూడ గ్రామానికి చెందిన మాదవి మారుబాయికి శుక్రవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో 108 వాహనంలో వాంకిడి ఆసుపత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యలో నొప్పులు అధికం కావడంతో ఆమె వాహనంలోనే ఆడశిశువుకు జన్మనిచ్చింది. ఇది ఆమెకు మూడో కాన్పు అని, తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు ఈఎంటి సంతోష్, పైలెట్ భీంరావు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సిఎం చిత్తశుద్ధి



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఉమ్మడి ఆదిలాబాద్ ఎంఎల్‌సి దండే విఠల్ తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని తన నివాసంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) తెలంగాణ రాష్ట్ర డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, విద్యా ప్రమాణాల పెంపులో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. వేతన సవరణ, కరువు భత్యం, పెండింగ్ బిల్లుల మంజూరు వంటి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి శ్రీనివాసరావు, సునార్కర్ అనిల్ కుమార్, ఉప్పుల నరసింహ చారి, తంగేడిపల్లి రాకేష్, ఇందారపు ప్రకాష్, సాంబశివరావు, కుమురం శ్రీను, దెబ్బటి సత్యనారాయణ, ఎనగంటి బిక్షపతి, జాడి దేవాజీ, గుండు యాదగిరి, బొనగిరి శశికాంత్, పత్తిపాక శ్రావణ్ కుమార్, దోకె దామోదర్, బైరీ వరలక్ష్మి, శ్రీలత, ఓం ప్రకాష్, సునీత, గంగాభవాని, రాంచందర్, కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి చొరవతో మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : ప్రభుత్వ హామీలతో కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులు 19 రోజులుగా చేస్తున్న సమ్మె ఎట్టకేలకు ముగిసింది. శుక్రవారం రాత్రి సమ్మె శిబిరానికి చేరుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ ఎంఎల్‌సి దండే విఠల్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కార్మికులతో చర్చలు జరిపారు. కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంఎల్‌సి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.2 కోట్ల నిధులు విడుదలయ్యాయని, అయిదు నెలల జీతాలు సోమవారం నాటికి ఖాతాల్లో జమ అవుతాయని హామీ ఇచ్చారు. ప్రభుత్వ హామీలతో సంతృప్తి చెందిన కార్మికులు సమ్మెను విరమిస్తూ శనివారం నుంచి విధుల్లో చేరనున్నట్లు ప్రకటించారు. అయిదు నెలలుగా జీతాలు అందకపోవడం, జీతాల నుంచి కట్ చేసిన ఇఎస్ఐ, పిఎఫ్ సొమ్ములు ఖాతాల్లో జమ కాకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన బాటపట్టారు. గత నెల 22 నుంచి 141 మంది పారిశుద్ధ్య కార్మికులు, 29 నుంచి 32 మంది నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాల కార్మికులు సమ్మెకు దిగారు. వీరికి బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు ప్రకటించారు. ఈ నెల 4న అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, డిఎస్‌పి సమక్షంలో, 6న జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సమక్షంలో జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి నితిక పంత్ హెచ్చరించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వాహన తనిఖీలు, గస్తీని ముమ్మరం చేశామని తెలిపారు. ముఖ్యంగా మహారాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ల అధికారులకు పటిష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలను కోరారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




ప్రజాపక్షం/కాగజ్ నగర్ : విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎడిఇ ఇర్ఫాన్ హమ్మద్ సూచించారు. కాగజ్ నగర్ మండలంలోని ఈజ్గాం గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్వయంగా విద్యుత్ పనులు చేపట్టవద్దని, ఏవైనా సమస్యలు, ప్రమాదకర పరిస్థితులు ఉంటే వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలను గుర్తించిన వెంటనే తెలియజేయాలని, సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను విద్యుత్ శాఖ అధికారులు శాలువాలతో సన్మానించారు. ఎఇ రాంప్రసాద్, సర్పంచ్ అగ్గిళ్ల సంగీత, ఉప సర్పంచ్ లోకండె నరేందర్, ఫోర్‌మాన్ విలాస్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎంఎజ్ సతీష్, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపిటిసి కుమార్, గ్రామస్తులు తిరుపతి గౌడ్, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమనాథ్ ఆలయ విధ్వంసానికి వెయ్యేళ్లు.. ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/మంచిర్యాల : సోమనాథ్ స్వాభిమాన పర్వం 2026లో భాగంగా స్థానిక బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గరిమిళ్ల జోన్ అధ్యక్షులు అమ్మిరి శెట్టి రాజ్ కుమార్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు రంగ శ్రీశైలంశివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు శనివారం 1026లో గజినీ మహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దండయాత్ర చేసి అపారమైన సంపదను దోచుకెళ్లి ఆలయాన్ని ధ్వంసం చేశారని, ఆ ఘటన జరిగి నేటికి వెయ్యేళ్లు పూర్తయిందని తెలిపారు. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయాన్ని పునఃప్రారంభించారని, పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సనాతన ధర్మ సంక్షేమం కోసం, లోక కళ్యాణార్థం ఈ పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, తరుణ్ సింగ్ జట్టిత్, రాకేష్ రెయిన్వా, రాజబాబు, రాజమౌళి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజాబాబు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన



ప్రజాపక్షం/నిజాంసాగర్: టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు నిరసనగా నిజాంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు మండలకేంద్రంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను వారు ఖండించారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీ సయ్యద్ ఖాలీద్ ఆదేశాల ప్రకారం ఈ నిరసన చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ ఎప్పటికీ సహించదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే బయట తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి జాతీయ రహదారి 161పై ఇసుక తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్లను ఆపి తనిఖీ చేయగా మూడు ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తున్నారని, వారి వద్ద ఎలాంటి అనుమతిపత్రాలు లేకపోవడంతో వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మాంజీరా తీరం వెంబడి ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై సూచించారు.

# బెల్లంపల్లి మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

ప్రజాపక్షం/నస్పూర్ : ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసిన బెల్లంపల్లి మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో వారు మాట్లాడారు. విహారయాత్రల పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రిన్సిపాల్ వాటిని ఉల్లంఘించి ఒక్కొక్కరి వద్ద రూ.200 నుంచి 300 వసూలు చేసి ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లారని, అక్కడ విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్ తినడానికి కూడా సహకరించారని విమర్శించారు. తల్లిదండ్రుల అనుమతి తీసుకున్నామని చెబుతున్నప్పటికీ, దానికి సంబంధించిన రాతపూర్వక లేఖలను ఇప్పటివరకు చూపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. సంక్రాంతి సెలవులు రావడంతో ఈ ఘటనపై సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, తల్లిదండ్రుల వద్ద మాయమాటలు చెప్పి కొత్తగా లేఖలు రాయించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# దంతాన్ పల్లి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

ప్రజాపక్షం/తిర్యాణి : దంతాన్ పల్లి భీమయ్యక్ దేవస్థానాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఖానాపూర్ ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు హామీ ఇచ్చారు. మండలంలోని దంతాన్‌పల్లిలో కోలం గిరిజనులు నిర్వహించే జాతరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దర్బార్‌లో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఇన్చార్జి మంత్రితో మాట్లాడతానని తెలిపారు. అంతకుముందు జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలను తిర్యాణి ఎస్ఐ వెంకటేష్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆత్రం నాగుబాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆత్రం లక్ష్మణ్, ఆత్రం గంగారాం, టుల్లి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్.టి.యు.టి.ఎస్ యూనియన్ వారి 2026 సం.ర నూతన క్యాలెండర్ ను బీజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ప్రయాణాల్లో తస్మాత్ జాగ్రత్త

### దొంగలకు అవకాశం ఇవ్వొద్దు జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమని,సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సూచించారు.పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే వారిని గమనించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ,ప్రజలు,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.చోరీల నియంత్రణకు పోలీ స్ శాఖ ఇప్పటికే గస్తీని ముమ్మరం చేసిందని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

ఊరికి వెళ్లే ముందు ఇంట్లో నగదు,బంగారు ఆభరణాలు,ఉంచకుండా వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని ఎస్పీ పేర్కొన్నారు.ఇంటి మెయిన్ డోర్ తాళం బయటకు కనిపించకుండా జాగ్రత్త పడాలని,వీలైతే లోపలి గడియలు వేసి పక్క తలుపులకు తాళం వేయాలని సూచించారు.ప్రయాణానికి ముందు ఇంటి చుట్టుపక్కల వారికి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తే,గస్తీ సమయంలో పోలీసులు ఆ ఇంటి పై ప్రత్యేక నిఘాఉంచుతారని వివరించారు. ఆధునిక సాంకేతికతను వాడుకుంటూ మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు .అపరిచితులు ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంట నే డయల్ 100కు సమాచారం అం దించాలని రారు. ముఖ్యంగా,వృద్ధులు అపరిచితులను నమ్మి తలుపులు తీయవద్దని అవగాహన కల్పించాలని ఎస్‌పి డా.జి.జానకి ప్రజలను కోరారు.

## ముగిసిన మహాలక్ష్మి ఆలయ జాతర,అక్కట్టుకున్న కుస్తీ పోటీలు

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని కోలూర్,గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న మహాలక్ష్మి ఆలయ జాతర ఉత్సవాలు శనివారంతో ముగిసింది.శుక్ర వారం రాత్రి కనుల పండుగ,బోనాలు శోభ యాత్ర గ్రామ ప్రధాన వీధుల గుండా అంగ రంగ వైభవంగా కొనసాగింది.శనివారం గ్రామ కమిటీ అధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు.ఈ కుస్తీపోటీల్లో గెలుపొందిన ప్రథమ బహుమతి 7051,రూ ద్వీతీయ బహుమతి 5051,రూ పాలు, ఆలయ కమి టీ,గ్రామ కమిటీ వారు అందజేశారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి తానూర్ ఎస్ఐ షైక్ జుబేర్,ఆధ్వర్యంలో పోలీస్ గట్టి బందోబస్తును నిర్వహించారు. ఎంపీటీసీ, లక్ష్మి న్,నాయకులు,బీమ్ రావ్,సాయినాథ్, షాదుల్,నాగనాథ్,మల్లేష్,ఆలయ కమిటీ,గ్రామ కమిటీ,వార్డు మెంబర్లు,గ్రామస్థులు,యువకులు,వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కిష్టాపూర్ విద్యార్థిని ఎంపిక



**ప్రజాపక్షం/జన్నారం :** జిల్లా స్థాయి ఆంగ్ల ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జన్నారం మండలం కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. మంచిర్యాల జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని, 9వ తరగతి విద్యార్థిని ఆకుల అనన్య ఒలింపియాడ్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. అలాగే జూనియర్స్ ఉపన్యాస పోటీల్లో 7వ తరగతి విద్యార్థిని ఆకుల అనుశ్రీ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉపాధ్యాయులు దాముక కమలాకర్, బానావత్ ప్రకాష్, జాడి మురళి, గోవర్ధన్, రాజన్న, బుచ్చి లింగయ్య, నగేష్, జ్యోతిశీల, నరహరి శర్మ, కాంతయ్య, శ్రీనివాస్, సుస్మిత, అజీమ్, స్వప్న అభినందించారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎసిపి రవికుమార్, వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. శనివారం వారు క్లిష్టమైన, సాధారణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అస్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్ (ఎఎంఎఫ్)లో భాగంగా శుభ్రత, తాగునీరు, విద్యుత్, నీడ, సీట్లు, ర్యాంప్, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఏవైనా అసౌకర్యాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఏ రవికుమార్, సిఐ కె శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిజెపిలో చేరిక



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణ వెంకటాద్రిపేట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుముల శ్రవణ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.నిర్మల్ పట్టణంలో కాషాయ జెండా ఎగరేసే విధంగా ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,జిల్లా బిజెవైయం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,పట్టణ బీజేపీ నాయకులు కూన శివకుమార్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### సారంగాపూర్‌లో..

సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు రెడ్డి,వార్డు మెంబర్ లు గంగాధర్,సత్యనారాయణ లు ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చంద్రప్రకాష్ గౌడ్,మహేష్ రెడ్డి,సారంగాపూర్ ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి,కౌట్ల ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,రాజరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో నిర్మల్ జిల్లా ప్రభంజనం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కామారెడ్డిలో ని విద్యానికేతన్ హైస్కూల్‌లో జనవరి 7,8,9తేదీలలో నిర్వహించిన 53వ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్,ఇన్‌స్పైర్ మేళాలో నిర్మల్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.జిల్లా చరిత్రలో తొలిసారిగా ఒకేసారి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికై సరికొత్త రికార్డు సృష్టించారు.ఇన్‌స్పైర్ విభాగంలో బైంసాలోని ఆల్ఫోర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి కులకర్ణి అర్జన్,గైడ్ టీచర్ రాజ్‌కుమార్,పర్యవేక్షణలో రూపొందించిన 'స్మార్ట్ వీల్ చైర్' ప్రదర్శన జాతీయ స్థాయికి ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంది.అదేవిధంగా సైన్స్ ఫెయిర్ విభాగంలో బైంసా వికాస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మన్నా అర్పియా,గైడ్ టీచర్ సుప్రియ మార్గదర్శకత్వంలో ప్రదర్శించిన 'సేవ్ వాటర్'' ఎగ్జిబిట్ జాతీయ స్థాయికి ఎంపికైంది.వీటితో పాటు కుంటాల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని టి.దివ్య,గైడ్ టీచర్ రమాదేవి సహకారంతో రూపొందించిన 'ఇన్నోవేటివ్ మెథడ్ ఆఫ్ లెర్నింగ్ దికాన్సెప్ట్ ఆఫ్ సర్కిల్స్ అండ్ ఇట్స్ థియరమ్స్ ఇన్ రియల్ లైఫ్ అప్లికేషన్స్'అనే గణిత ప్రదర్శన సౌత్ ఇండియా లెవెల్ ఎగ్జిబిషన్‌కు ఎంపికై జిల్లా కీర్తిని చాటింది.మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్లను,వారిని ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి వినో ద్ కుమార్‌ను జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) దర్శనం భోజన్న ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిర్మల్ జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమనిన,ఇదే ఉత్సాహంతో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు.

## విశాల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని కౌట బి గ్రామంలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం కౌట బి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగెల్వార్ విశాల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బోథ్ ఎస్సై శ్రీసాయి.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మందుకు బానిస కావద్దని అన్నారు.యువత క్రీడల్లో ముందు ఉండాలి అని అన్నారు.ఆటల వలన మానసిక ఆనందం,సంతోషం కలుగుతుందని తెలిపారు.గోపి,అంబేద్కర్ యువజన సంఘం మేనేజ్మెంట్ సభ్యులు రాష్ట్రపాల్,రాజేందర్,ఏ.జ్ఞానేశ్వర్,పి .జైపాల్,పి .గంగయ్య,యన్.హరికాంత్, యం.రాజు ,పి.హరిప్రసాద్,జి.శ్రీకాంత్,కరుణాకర్,బి. బంటు,జి. బంటి,దశరథ్,బి.గంగాధర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండలంలోని ఎల్లూరు, ఎలకపల్లి గ్రామాల్లో విద్యుత్ బల్బుల బిగింపు పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు భక్తు రాంచందర్, చప్పిడి రవి కోరారు.

## వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లైసెన్సులు లేని ఆటో డ్రైవర్లను గుర్తించి వారికి లైసెన్సులు అందజేశారు. లైసెన్సులు లేని డ్రైవర్ల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి, పరీక్షలు నిర్వహించి అందరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో శనివారం కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ హాజరయ్యారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ గొప్ప ప్రతీక అని అన్నారు.

## ప్రయాణికులతో కిక్కిరిసిన ఖానాపూర్ బస్టాండ్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బస్టాండ్ శనివారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది.తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగను సొంత ఊర్లలో జరుపుకునేందుకు పట్టణ ప్రాంతాల్లో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులు,ఔట్ సోర్సింగ్,కూలీలు విద్యార్థులకు సొంత ఊర్లకు ప్రయాణమవుతారు.విద్యాసంస్థలకు సైతం సెలవుల ప్రకటించడంతో శనివారం ఖానాపూర్ బస్టాండ్ కు ప్రయాణికుల తాకిడి పెరిగి రద్దీ ఎక్కువయ్యింది.ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్ర యాణికులు కిక్కిరిసి వెళ్తున్నారు.పండుగ నేపథ్యంలో తాజాగా బస్సు ల్లో రద్దీ ఎక్కువయ్యి ప్రయాణికులు ఇక్కట్లు పడి నిలబడి ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.ఒక్క ఖానాపూర్ బస్టాండ్ లోనే ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బస్టాండ్‌లలో ప్రయాణికుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.పండుగ నేపథ్యంలో ఆర్టీసీ అదనపు బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ సరిపోవడంలేదని,పండుగ కోసం ఊర్లకు వెళ్ళే ప్రయాణికుల ఆర్టీసీ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) క్యాలెండర్‌ను ఆవిష్కరించిన : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఎటిఏ)క్యాలెండర్‌ను ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బైంసా డివిజన్ పరిధిలోని ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏటీఏ నాయకులు ఎమ్మెల్యేకు పలు విజ్ఞప్తులు సమర్పించారు.బైంసా డివిజన్‌లోని ఆదివాసీ నాయకపోడ్ కులస్తుల ఆరాధ్య దైవమైన భీమన్న మందిరాల నిర్మాణానికి,సంఘ భవనాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.అలాగే ఆదివాసీ పోరాట యోధులు కొమురం భీం,రాంజీ గోండు,బిర్సా ముండా తో పాటు వన్నెల ఎల్లన్న,మద్ది రామచందర్ విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని విన్నవించారు.ఉపాధ్యాయుల సమస్యల గురించి ప్రస్తావిస్తూ..ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ,డీఏ,లను వెంటనే విడుదల చేయాలని,రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని కోరారు.ముఖ్యంగా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్(టీఈటీ) నుండి మినహాయింపునిచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఏటీఏ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గురుడు సునీల్,నన్నపురి బాలాజీ,గౌరవ అధ్యక్షుడు అనుగొండ సుభాష్, నాయుడు చిన్నన్న,ఉపాధ్యక్షుడు అనుగొండ గోపాల్,పడకంటి మాధవరావు,కండెల కాశీరాం,మహాలింగి గంగన్న,వీరితో పాటు ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం నాయకులు సంగం సాయిలు,నిమ్మ పోతన్న,సాధుల ఉదయ్,పున్నెవాడ్ రాందాస్, యోగా గురు రాటి పోతన్న,కార్యవర్గ సభ్యులు,కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దేవరకోట కమిటీ చైర్మన్ పీఠంపై కొనసాగింపా?లేక కొత్త కమిటీనా..?

**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ భవితవ్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం,ప్రస్తుతం ఉన్న కమిటీ కాలపరిమితి ఈ నెల(జనవరి)14వ తేదీతో ముగియనుంది.సంక్రాంతి పండుగతో ఈ తాత్కాలిక కమిటీ భాధ్యతలు ముగియనున్న తరుణంలో, కమిటీని కొనాసాగిస్తారా లేక కొత్త పాలక మండలిని నియమిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

### ఉత్తర్వుల ప్రకారం ముగియనున్న గడువు...

వైకుంఠ ఏకాదశి,గోదా రంగానాథుల కళ్యాణ ఉత్సవాల నిర్వహణ కోసం 18122025న ఈ కమిటీని నియమించారు.స్పష్టమైన గడువు(14.01 .26) విధిస్తూ జారీ చేసిన ఈ ఉత్వర్వుల ప్రకారం,కమిటీ సభ్యుల బాధ్యతలు మరికొద్ది రోజుల్లోనే ముగియనున్నాయి.అయితే,ప్రస్తుత కమిటీలో కీలక పాత్ర పోషిస్తున్న కొందరు నేతలు తమ పదవీ కాలాన్ని పొడిగించుకునేందుకు లేదా శాశ్వత పాలక మండలి ()గా మార్చుకునేందుకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నాట్లు ప్రచారం జరుగుతోంది.

### కొనసాగింపుపై భిన్న వాదనలు..

గత కొద్ది రోజులుగా ఈ కమిటీ సభ్యులలో ఒకరు తానే 'చైర్మన్ అని చెప్పుకోవడం పట్టణంలో పెద్ద దుమారమే రేపింది.కేవలం ఉత్సవాల కోసమే వేసిన కమిటీకి చైర్మన్ పదవి ఎలా ఉంటుందని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు గడువు ముగియనుండటంతో, ప్రభు త్వం మళ్ళీ ఇదే సభ్యులను కొనసాగిస్తుందా లేక కొత్తగా దరఖాస్తులు ఆహ్వానించి పూర్తిస్థాయి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తుందా అన్నది వేచి చూడాలి..

### మళ్ళీ మార్పు అనివార్యమా..?

సాధారణంగా ఉత్సవ కమిటీల కాలపరిమితి ముగిసిన తర్వాత,దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం కొత్త పాలక మండలిని ఎంపిక చేయాల్సి ఉంటుంది.ఒక వేళ



ప్రభుత్వం ఈ కమిటీనే కొనసాగించాలని భావిస్తే, మళ్ళీ కొత్తగా ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. అయితే,స్థానిక రాజకీయ సమీకరణాలు,భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటే,కమిటీలో మార్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.దేవరకోట వంటి పెద్ద దేవాలయానికి కేవలం తాత్కాలిక కమిటీలతో కాలం వెళ్లదీయకుండా,పటిష్టమైన,శాశ్వత పాలక మండలిని నియమించాలని భక్తులు కోరుతున్నారు.14వ తేదీ తర్వాత దేవాదాయ శాఖ తీసుకునే నిర్ణయంపైనే దేవరకోట ఆలయ భవిష్యత్తు పరిపాలన ఆధారపడి ఉంది.

# వెల్మల్‌లో విద్యుత్‌శాఖ ప్రజాబాట




**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ ఆద్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. అదికారులు గ్రామస్తుల నుండి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. విద్యుత్ ఆదా, భద్రతపై అవగాహన కల్పిస్తూ తక్షణ పరిష్కారాల కొరకు 1912 టోల్ ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు. వెల్మల్ సర్పంచ్ గొజ్జి దేవేందర్, వార్డుమెంబర్లు, రైతులు, విద్యుత్ అదికారులు, డిఈటి రమేష్, నందిపేట్ ఏ.ఈ. రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పులి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తల్లి పద్మావతి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి శనివారం ఏఆర్పీ క్యాంపులోని వారి నివాసానికి చేరుకొని పద్మావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పులి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యలను సుదర్శన్ రెడ్డి ఓదార్చారు. తల్లి మరణం పులి శ్రీనివాస్ కుటుంబానికి తీరని లోటని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పద్మావతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజారెడ్డి, శరత్ రెడ్డి, గంగా శంకర్, అర్కెల నర్సారెడ్డి పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిని మరిచి పేరు మార్పు వలన ఒరిగేదేమి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు






**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ అభివృద్ధి నిధులకు ప్రయత్నించకుండా కేవలం పేరును మార్చడం వలన జిల్లాకు ఒనగూరే ప్రయోజనం ఏంటి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మునిసిపల్ స్తానిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్తులను గెలిపించు నిమిత్తం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మునిసిపల్ స్తానిక సంస్తల ఎన్నికల్లో జిల్లాలోని వివిధ మునిసిపల్ పట్టణాల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపైన అనేక ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలబడడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వారికి రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన ధర్మపురి అరవింద్ అభివృద్ధి నిదులకు ప్రయత్నించకుండా కేవలం నిజామాబాద్‌లో ఇందూరుగా పేరును మార్చడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకోవటం ప్రజలను వంచించటమే అవుతుందన్నారు. ప్రజల భావోద్వేగాలతో ఎన్నికల్లో లబ్ది పొందాలనుకోవటం ధర్మపురి అరవింద్ విధానంగా కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నగర కార్యదర్శి సుజాత, నగర నాయకులు అనిత, శ్రీదేవి, అంజయ్య పాల్గొన్నారు.

# బట్టి కార్మికులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని కంటం గ్రామ శివారులో పని చేసుకుంటున్న కార్మికులకు, పిల్లలకు శుక్రవారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, అన్నదానం చేశారు. కార్యక్రమం జోనల్ అద్యక్షులు భూమన్న ఆద్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగుల చిన్నయ్య, నర్సయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారంలో దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని మల్లారం గ్రామంలో శనివారం నుంచి 17వ తేదీ వరకు దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహక కమిటి తెలిపింది. అయిలాపూర్ నుంచి మల్లారం వరకు పల్లకి సేవ నిర్వహించి ఊరేగింపుగా దత్తాత్రేయుని తీసుకువెళ్లారు.

# మెదక్ నుంచి కొరివిపల్లి వరకు బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు 60వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకట రమణ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం లోని ధ్యాన్ చంద్ చౌరస్తా నుంచి శంకరంపేట్ మండలం లోని కొరివిపల్లి గ్రామం వరకు 2000 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు, యువకులతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ మొత్తం హన్మంతరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ హోరెత్తించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకట రమణ మాట్లాడుతూ, జనం మెచ్చిన నాయకుడు, జనహృదయనేత మైనంపల్లి హన్మంతరావు ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. ఆపదలో ఉన్న వారికి అన్నం పెట్టే అన్న ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆయన జీవితంలో మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# కుర్నాపల్లిలో ఘనంగా క్రికెట్ లీగ్ ప్రారంభం

### యువతను ప్రోత్సహించడానికే క్రికెట్ లీగ్ : రవీంధర్ గౌడ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** గ్రామంలోని యువతను ప్రోత్సహించడానికి, వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని బిఆర్ఎస్ నాయకులు, మాజీసర్పంచి భర్త రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం కుర్నాపల్లి గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని యువత కోసం ఏర్పాటు చేసిన క్రికెట్ లీగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, శారీరక దృఢత్వం కోసం క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో అద్భుతమైన ప్రతిభ ఉంటుందని, ఇలాంటి టోర్నమెంట్లు వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ క్రికెట్ లీగ్‌లో గ్రామానికి చెందిన మొత్తం ఆరు టీమ్‌లు తలపడుతున్నాయని, ప్రథమ బహుమతి రూ. 12,222, ద్వితీయ బహుమతి రూ.6,666, అలాగే ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, టోర్నమెంట్ ముగ్గింపులో మ్యాన్ ఆఫ్ ది సీరిస్ విజేతలకు ప్రత్యేక నగదు బఒహుమతులు అందచేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆటగాళ్లంతా క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని నిర్వహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతికినంత కాలం వరకు ప్రజలకు సేవా చేస్తా

**ప్రజాపక్షం/మెదక్ :** కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తానని, మెదక్ నియోజకవంర్గ,జిల్లా ప్రజలు నాకు,నా కుమారుడు ఎమ్మెల్యే రోహిత్ రావుకు, నా కుటుంబానికి అందిస్తున్న ఆదరాభిమానాలు, ప్రేమ అనురాగలను, సహకారాలను జీవితంలో ఎప్పటికీ మరువలేనివని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు తెలిపారు.శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు 60వ పుట్టినరోజు సందర్భంగా శంకరంపేట్ మండలం కొరవిపల్లి లో ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తాన్నారు.

# నందిపేట్‌లో ఉచిత ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో శనివారం నిర్మాణ, పారిశుద్య కార్మికులకు సిఎస్‌సి హెల్త్ కేర్ ఆద్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు చేసినట్టు గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం తెలిపారు. వీరికి పది లక్షల వరకు ఉచిత చికిత్స చేసుకోవచ్చని, లేబర్ కార్డు తీసుకోవచ్చని ఆయన చెప్పారు. క్యాంపు కో ఆర్డినేటర్ చందులాల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 116 మంది లబ్దిదారులకు రూ.1,16,13,456 విలువైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని పేర్కోన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, సర్పంచులు, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది అర్హులైన లబ్దిదారులకు మొత్తం రూ.9410904 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల కుటుంబాలలో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వక్ అహ్మద్, శ్రీరామ్, కృష్ణమూర్తి గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన దుద్దుల చంద్రమౌళి తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వడ్డగూడెం గ్రామానికి చెందిన చంద్రమౌళి కులవృత్తిలో భాగంగా రోజువారీగా మండలంలో శంకర్ తండా గ్రామంలో గల తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారడంతో కిందపడడం జరిగింది. దీంతో గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే 108 వరంగల్ హాస్పిటల్‌కు తరలించారన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆయనున్న ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## హైస్కల్ గేటు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కొడకండ్ల:** స్థానిక హైస్కూల్‌లో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు విద్యార్థుల భద్రత కోసం సర్పంచ్ క్రాంతి గౌడ్ శనివారం గేటు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాఠశాల ఆవరనలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని హెచ్‌ఎం ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ వెంటనే స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కలిచడమే తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/కాటారం:** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను విద్యుత్ 2025 చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల రజినీకాంత్,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరు శ్రీకాంత్ డిమాండ్ చేసారు.శనివారం మండలకేంద్రంలో జీపు జాత నిర్వహించారు.ఈ సందర్బఃగా వారు మాట్లాడుతూ పది మండలాల్లో జీపుజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు.క్రేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రద్దు చేయాలని కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు,సకలజనులలో చైతన్యంకోసం జీపు జాత నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రజలు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.కార్మిక వర్గానికి వ్యతిరేకంగా యజమానులకు లాభం చేకూర్చే చట్టాలను వెంటనే వెన్నిక్కి తీసుకోవాలని డామాండ్ చేసారు.మహాత్మాగాంధీ పేరును ఉపాధి హామీ పథకంలో యదావిధిగా కొనసాగించాని డిమాండ్ చేసారు.ఉపాధిహామీలో రాష్ట్రపభుత్వం వాటాగా నిర్ణయించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టలేవని పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందని అన్నారు.ఉపాధిహామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించడానికి గ్రామపంచాయితీలలో తీర్మాణాలు చేయాలని డామాండ్ చేసారు.కార్పోరేట్ శక్తులకు లాభం చేకూర్చే చట్టాలను వెంటనే రద్దుచేయాలని విద్యుత్ చట్టంతో వినియోగదారులు నష్టపోతారిన అన్నారు.ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జాతర ముగింపు కార్యక్రమం ఉటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేందర్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం



**ప్రజాపక్షం/మంగపేట:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శనివారం అకినేపల్లి మల్లారం గ్రామ నిరు పేద గిరిజన కుటుంబానికి చెందిన నాగుల ఆదెమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి, సాంబశివరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు దూలిపాల బాలకృష్ణతో కలిసి నాగుల ఆదెమ్మ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆదెమ్మ దశదిన కార్యక్రమం ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో బాధితురాలి కుమారుడు నాగుల రాంబాబు కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మానాన్ని సాంబశివరెడ్డి పరిశీలించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల రాంబాబు నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి, నాగిరెడ్డి, తొండపు సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్, చెట్టుపల్లి రాజు, రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ సంసృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం బిఆర్‌ఎస్ పార్టీ కార్యాల యంలో,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు హాజరయ్యారు. మహిళల సృజనా త్మకత, మన సంసృతి ఉట్టిపడేలా ఎంతో అద్భుతంగా ముగ్గులు వేశారన్నారు. ఓజ్జపల్లి సుమలత మొదటి బహుమతి రూ.5016, తోట సిరివల్లి రెండవ బహుమతి రూ.3016, సిహెచ్ తిరుపతి మూడవ బహుమతి రూ.2016 లను గెలుచుకున్నారు. అదే విధంగా మొదటి ఐదుగురు దివ్య, మల్లీశ్వరి, శైలజ, రమ్య, స్వర్ణలత లు కన్సలేషన్ ప్రైజ్ రూ.1000/ చొప్పున గెలుపొందగా పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విచక్షణ కోల్పోయి శ్రీధర్ బాబుపై విమర్శలు సరికాదు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** బిసి యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణయ్య విచక్షణ కోల్పోయి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు చేస్తున్నాడని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,సీనియర్ నాయకులు రామారావు,వామన్ రావు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిస్థితులపై అవగాహన ఉండి మాట్లాడాలని హితవు పలికారు.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో తీసుకున్న సర్టిఫికెట్ విషయంలో బిసి నాయకునిగా జిల్లా కలెక్టర్‌కు రిప్రజంటేషన్ ఇవ్వాలి కాని ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రెండు సార్లు రాష్ట్రంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును విమర్షిస్తే సహించేది లేదని హెచ్చరించారు.శ్రీధర్ బాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తే పెద్ద నాయకున్ని అవుతాననుకుంటే అది పొరపాటౌతుందని అన్నారు.తానొక్కడినే బీసీ నాయకున్ని అంటూ బీసీల మీద ప్రేమ ఉన్నట్లు మాట్లాడడంపై ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్, వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,నయ్యూమొద్దీన్, మహ్మద్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్, నాయకులు వరప్రసాద్, లేతకరి రాజబాపు,నెన్నెల గట్టయ్య, శంకర్, కోట సమ్మయ్య,దాగం సంతోష్,కోట సమ్మయ్య, నాగరాజు, శంకర్, నెన్నెల గట్టయ్య,కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తమ్మడపల్లి జి గ్రామ సీపీఐ నూతన గ్రామ కమిటీ ఎన్నికోవడం జరిగింది. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎండీ యాకూబ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జువారి రమేష్ పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా సుధాకర్, సహాయ కార్యదర్శిగా విష్ణుతోపాటు కార్యవర్గసభ్యులుగా ఎండీ నుర్నిషా, ఎల్లయ్య, పెద్దరాములు, అజయ్, పాషా, శోభతోపాటు 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, చంద్రమౌళి, రజియా, యాకూబ్, ధనలక్ష్మి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో సందడిగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ప్రజాపక్షం/భూపాల-పల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను శనివారం నిర్వహించారు. భోగిమంటలు వేసి గంగిరెద్దుతో విన్యాసాలు చేయక విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అలాగే వివిధ రకాల వేషాధారణలతో పలువురు చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. భోగి పూలు, రేగి పండ్లు ఇతరత్రా వాటిని చిన్నారుల పై చల్లుతూ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంసృతి సాంప్రదాయాల్ని చిన్నారులకు తెలియపరచాలని ఉద్దేశంతో ముందస్తు ఈ సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత కరణ్ తెలిపారు.

## సంక్రాంతి పండగ వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లోఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలోభద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పు డూ అందుబా టులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు.

## వరంగల్‌లో జరిగే ఒసి సింహగర్జన విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అగ్రవర్ణాల హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఓసీ సింహగర్జన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బచ్చన్నపేటలో రెడ్డి సంఘం కమిటీ హాల్‌లో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సింహగర్జనకు ఓసీ ప్రజలు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ట్రెజరర్ నర్సిరెడ్డి, యాకం రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, రాజయ్య, సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.